సంప్రదాయాలకు నిదర్శనం 'బోనాలు'

ఆలయాలను సందర్శించి పూజలు చేసిన మంత్రులు కొండా సురేఖ, దామోదర రాజ నర్సింహ, ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, శ్రీ గణేశ్

సికింద్రాబాద్/ మారేడ్‌పల్లి/ఉస్మానియా యూనివర్శిటీ ,జూలై 28: సికింద్రాబాద్ పరిధిలో ఆషాఢ బోనాల జాతర ఆదివారం వైభవంగా జరిగింది.నియోజకవర్గ పరిధిలోని అడ్డగుట్ట ,సీతాఫల్‌మండి,తార్నాక,మెట్టుగూడ ,సీతాఫల్‌మండి అమ్మవారి ఆలయాల్లో బోనాల పండుగ కనుల పండువగా జరిగింది. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ చిలకలగూడ కట్ట మైసమ్మ,పోచమ్మ ఆలయంతో పాటు నియోజకవర్గ పరిధిలో ఉన్న అమ్మవారి ఆలయాల్లో డివిజన్ల కార్పొరేటర్లు హేమ,సునీత ,శైలజ,ప్రసన్నలక్ష్మిలతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ఈఓ మహేందర్‌గౌడ్,ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల చార్యులు,చైర్మన్ గుంటి కృష్ణలు పర్యవేక్షించారు.

వారాసిగూడ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో.....

వారాసిగూడ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి డప్పు చప్పుళ్లతో ర్యాలీగా వెళ్లి బోనాలు సమర్పించారు.గంగపుత్ర మహిళలు నెత్తిన బోనాలతో సంఘం నుంచి ర్యాలీగా వందలాది మంది బోనాలతో తరలి వెళ్లారు.

బంగారు మైసమ్మ ఆలయంలో...

మధురానగర్ కాలనీ బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి.అమ్మవారికి లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గర్రం పవన్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమ, శైలజ, రామేశ్వర్ గౌడ్,ఆదం సంతోష్‌కుమార్ ,కుంచాల ఏడుకొండలు, రవిప్రసాద్ గౌడ్, మేకల సారంగపాని, వారాసిగూడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పటిష్ట బందోబస్తు....

బోనాల జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చిలకలగూడ ,వారాసిగూడ పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.అమ్మవారి ఆలయాలతో పాటు ప్రధాన చౌరస్తాలు,ఇతర అనుమానిత ప్రాంతాలలో పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహించారు.చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి ఆదేశాలతో చిలకలగూడ ,వారాసిగూడ,లాలాగూడ పోలీస్ స్టేషన్‌ల ఇన్‌స్పెక్టర్‌లు అనుదీప్,సైదులు పటిష్ట బందోబస్తును చేపట్టారు.అనుమానిత ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు.

మారేడ్‌పల్లిలో..

మోండా డివిజన్ మారేడ్‌పల్లిలో ఆదివారం బోనాలు వైభవంగా జరిగాయి. శివసత్తుల పూనకాలు, చిన్నారుల ఆట, పాటలు, డీజేలలో మహంకాళి అమ్మవారి పాటలతో ఆలయ పరిసర ప్రాంతాలు మార్మోగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాకులు చిర్రబోయిన కృష్ణయాదవ్ (గొల్ల కిట్లు), తిరుమల వంశీ అన్ని ఏర్పాటు చేశారు. కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిలకలగూడ కట్టమైసమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బోనాలు
పద్మారావు గౌడ్

విశిష్టమైన తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీకలుగా నిలుస్తాయని, ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాల పండుగ నిర్వహణలో శాస్త్రీయత కూడా ఉందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. చిలకలగూడలోని కట్ట మైసమ్మ అమ్మవారికి పద్మారావు గౌడ్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ నిర్వాహకులు సంప్రదాయబద్ధంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ...కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే బోనాల వేడుకలకు ప్రాముఖ్యత పెరిగిందని ఆయన తెలిపారు. పద్మారావు గౌడ్ తో పాటు ఆలయ చైర్మన్ గుంటి కృష్ణ, కార్పొరేటర్లు హేమ, శైలజ, యువ నేత రామేశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరాటే రాజు, కంది నారాయణ, సమన్వయకర్త రాజ సుందర్, సుంకు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ప్రత్యేక పూజలు

చిలకలగూడ కట్ట మైసమ్మ,పోచమ్మ ఆలయంలో బోనాల జాతరకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కట్ట మైసమ్మ, పోచమ్మ ఆలయాన్ని మంత్రి సందర్శించి అమ్మ వారికి బోనం సమర్పించుకున్నారు. అదే విధంగా సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదం సంతోష్ కుమార్ చిలకలగూడ అమ్మవారి ఆలయంతో పాటు నాయకులు, కార్యకర్తలతో కలిసి సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి అమ్మవారి పూజలో పాల్గొన్నారు.

తార్నాకలో.. డిప్యూటీ మేయర్

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల ఉత్సవాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి అన్నారు. బోనాల పండుగ సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం నుండి హనుమాన్ నగర్ లోని శ్రీ నల్లపోచమ్మ ఆలయం వరకు కాలనీవాసులతో కలిసి బోనాలతో పాటు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


బేగంపేట్: కట్టమైసమ్మ అమ్మవారిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దర్శించుకుని పూజలు నిర్వహించారు


బొల్లారం: బోయిన్‌పల్లి చిన్న తోకట్ట పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్


అమీర్‌పేట్: అమీర్‌పేట్‌లోని కనకదుర్గమ్మ అమ్మవారిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దర్శించుకుని పూజలు నిర్వహించారు. కిషన్‌రెడ్డి వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు బూర్గుల శ్యామ్‌సుందర్‌గౌడ్, అమీర్‌పేట్ కార్పొరేటర్ సరళ తదితరులున్నారు.

బల్కంపేటలో పోచమ్మ అమ్మవారికి బోనం తీసుకెళ్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ డాక్టర్ కోట నీలిమ

మారేడ్‌పల్లిలోని మైసమ్మ ఆలయం వద్ద భక్తుల రద్దీ

సికింద్రాబాద్: చిలకలగూడ కట్ట,మైసమ్మ ఆలయంలో కార్పొరేటర్లు ,నాయకులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాలొన్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ తదితరులు

అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి

మారేడ్‌పల్లి: కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌ను శాలువాతో సన్మానిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిర్రబోయిన బద్రినాథ్

మహ్మద్‌గూడ నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నాయకులు మేకల సారంగపాణి,రాచమల్ల కృష్ణమూర్తి,లంబుకుమార్ తదితరులు

బోనాలను పురస్కరించుకుని బేగంపేట్ భూలక్ష్మి అమ్మవారికి వెండి త్రిశూలాన్ని బహూకరిస్తున్న సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ

అమీర్‌పేట్: సనత్‌నగర్ మోడల్‌కాలనీలోని పోచమ్మ అమ్మవారికి బోనం తీసుకెళ్తున్న మాజీ కార్పొరేటర్ ఎన్. శేషుకుమారి


బొల్లారం :రిసాల బజార్ మహంకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ,మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాశ్ తదితరులు


రెండో వార్డు ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్

భోలక్‌పూర్‌లో జరిగిన బోనాలకు హాజరైన మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, బీఆర్ఎస్ నాయకులు ఏసూరి మహేశ్, శ్రీకాంత్‌రెడ్డి, మహేందర్, జనార్దన్, ఆలయ నిర్వాహకుడు అశోక్ -బన్సీలాల్‌పేట్

సనత్‌నగర్ గ్రామ దేవత పోచమ్మ అమ్మవారికి బోనం తీసుకెళ్తున్న కార్పొరేటర్ కొలను లక్ష్మీరెడ్డి

అమ్మవారి పూజల్లో పాల్గొన్న వారాసిగూడ ఇన్‌స్పెక్టర్ సైదులును సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

బంగారు మైసమ్మ అమ్మవారికి బోనం సమర్పిస్తున్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గర్రం పవన్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు

వారాసిగూడలో పోతురాజుల విన్యాసాలు..


బేగంపేట్‌లోని భూలక్ష్మి దేవాలయంలో..

లాల్ దర్వాజ్ అమ్మవారికి బోనాలను తీసుకెళ్తున్న మహిళలు, అమ్మవారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు


జైపాల్‌రెడ్డి చిత్ర పటానికి సీఎం నివాళి

మాజీ కేంద్ర మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి 5వ వర్ధంతిని పురస్కరించుకుని నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. జైపాల్‌రెడ్డికి నివాళులర్పించిన వారిలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలున్నారు. - బేగంపేట్, జూలై 28

కమ్యూనిటీ హాళ్లను సద్వినియోగం చేసుకోవాలి

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని

గాంధీనగర్‌లో నూతన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్‌పేట్, జూలై 28 : ప్రజల అవసరాల కోసం నిర్మిస్తున్న కమ్యూనిటీ హాళ్లను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని గాంధీనగర్ కాలనీలో రూ.40.50 లక్షలతో జీహెచ్ఎంసీ ద్వారా గ్రౌండ్, మొదటి అంతస్తులలో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అనేక బస్తీలు, కాలనీలలో ప్రజలు చిన్న చిన్న ఫంక్షన్లు, బర్త్‌డే పార్టీలు, సమావేశాలను నిర్వహించుకోవడానికి వీలుగా కమ్యూనిటీ హాళ్లను నిర్మించినట్లు పేర్కొన్నారు. గాంధీనగర్‌లో కమ్యూనిటీ హాల్ కోసం నిధులు మంజూరు చేశామన్నారు. అలాగే నూతన సిమెంట్ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, గాంధీనగర్ కాలనీ అధ్యక్షుడు మురళీ, కార్యదర్శి రవి కాంత్, సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, కార్యదర్శి వెంకటేశం, కోశాధికారి ప్రకాశ్, చందర్, డాక్టర్ కృష్ణారావు, బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు,వృద్ధులకు చేయూత

ఉచితంగా వీల్ చైర్లను అందజేస్తున్న ఎబుల్డ్ ఫిట్ నెస్ ఫౌండేషన్ ప్రతినిధులు

సికింద్రాబాద్,జూలై 28: దివ్యాంగులకు, వృద్ధులకు సికింద్రాబాద్ లోని ఎబుల్డ్ ఫిట్‌నెస్ ఫౌండేషన్(ఏఎఫ్ ఎఫ్) చేయూతనందించింది. ఈ సందర్భంగా ఆదివారం దివ్యాంగులు ,వృద్ధులకు అవసరమైన వీల్ చైర్లను అందజేశారు.ఏఎఫ్ఎఫ్ డైరెక్టర్ బద్దం నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. దివ్యాంగుల సాధికారత కోసం తమ ఫౌండేషన్ ఎంతగానో కృషి చేస్తుందని పేర్కొన్నారు.

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

అన్నదానం చేస్తున్న స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సంజీవ్‌కుమార్, పావని, సభ్యులు

బన్సీలాల్‌పేట్, జూలై 28 : పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై ఉంటూ ఆకలితో అలమటించే వృద్ధులను, నిరాశ్రయులు, దివ్యాంగులను ఆప్యాయంగా పలకరించి వారికి భోజనం సమకూర్చామని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు. స్కై ఫౌండేషన్ సభ్యు శుభం, అఖిల్, హరీశ్, అమృత్, సాయిరామ్‌లు పాల్గొన్నారు.

రైల్లోంచి జారి పడి వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, జూలై 28: రైలు ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు జారి పడి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమ్ముగూడ రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి రైలు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో... అదే సమయంలో రైలు కదలడంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.